# వృశ్చిక రాశి - 2013 సంవత్సరములో మాస ఫలితాలు

## అక్టోబరు 24 -నవంబరు 22 మధ్యలో జన్మించిన వారు ఈ రాశికి చెందిన వారు.

**2013 : జనవరి : –** గోష్ఠులకు, చర్చలకు, పరిష్కారములకు, సంప్రదింపులకు అత్యంత లాభదాయక మాసము! మీకు ఇష్టము లేకపోయినా ఆత్మీయుల సమక్షములో  ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొంటారు. సంస్థ వ్యవహారములు నెరవేరుటకు పలుకుబడి గల వ్యక్తుల సహాయమును తీసికొనుట మంచిది. ఆధ్యాత్మిక, మత సంబంధిత కార్యకలాపములకు, వినోద, ప్రచురణ విషయములకు, విద్య, సాహిత్య కార్యక్రమముల చర్చలకు అనుకూలమాసము! ప్రజలతో.. సంబంధ, బాంధవ్యములు అధికమౌతాయి.  క్రొత్తగా చేపట్టే ఉద్యోగమునకు సంబంధించి.మీరు, ధైర్యముతో తీసికొనే నిర్ణయము వలన లాభము చేకూరుతుంది. వేధింపు మనస్తత్వము ఉన్నట్టి అధికారుల వలన వచ్చే వేధింపులను కొద్ది రోజులు మాత్రమే సహిస్తారు. మీకు అండదండగా ఉండే ప్రముఖులు అందుబాటులో ఉండక పోవచ్చును. సామూహిక ప్రయాణములను చేయవద్దు. ఈతలకు, జలక్రీడలకు దూరముగా ఉండండి.  నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం, తెల్ల జిల్లేడు వత్తులు  ఉపయోగించడం ఉత్తమము.  అష్టముఖి రుద్రాక్షను ధరించండి. శుభకరమౌతుంది.

**2013 : ఫిబ్రవరి : –** ఆదాయ–వ్యయముల సమతుల్యత లేకపోయినా ఏ ఇబ్బంది లేకుండా డబ్బు సర్దుబాటు అవుతుంది. వాహనములకు, టెలిఫోన్స్‌కు, ధన వ్యయము గోచరిస్తున్నది. నూతన వస్త్రముల ఖర్చు, మీ అంచనాలను దాటకుండా చూచుకోండి! మనసుకు ఇష్టము లేకపోయినా వృత్తి పరమైన బాధ్యతలను అశ్రద్ధ చేయవలసి ఉంటుంది. దీని వలన అధికారుల నుండి మాట పడకుండా ముందు జాగ్రత్త చర్యలను పాటించండి! మీరు “దర్శించుకోవాలి” అనుకున్న ప్రదేశములకు.. ప్రయాణము అనుకూలిస్తుంది. గృహావసరములకు, శారీరక సౌఖ్యమునకు కొన్ని విలువైన వస్తువులను ఏర్పరచుకుంటారు. పనియందు నిర్లక్ష్యమును వహించి, అధికారుల ద్వారా చిక్కులను తెచ్చుకోకండి! “ మీకు సంబంధము లేని ఇతరుల బరువు బాధ్యతలను మీ మీద వేయాలి” అని కొంతమంది వ్యక్తులు ప్రయత్నిస్తారు. మీ నేర్పుతో వాటిని తప్పించుకోండి. ముఖ్యమైన విషయములలో మీ అభిప్రాయము ప్రకారమే నిర్ణయములను తీసుకుంటామని కొంతమంది మీ దగ్గరకు వస్తారు.  మీ నిర్ణయములను వెల్లడి చేయకండి. నాగ సింధూర ధారణమును చేయుట చాలామంచిది.

**2013 : మార్చి : –**  ఈ మాసము స్పెక్యులేషన్ రాణించిననూ... కొన్ని నిందారోపణలకు గురికావలసి వస్తుంది. విద్యా, వైద్యరంగములలోని వారు మరింత కృషిని చేయుట చాలా అవసరము! గతములో తీసికొన్న కొన్ని నిర్ణయములు, వాటి కొరకు చేసిన కృషి ఈ మాసములోన అనుభవములోనికి వస్తుంది. కుటుంబ సభ్యులు, సంతానము మీ ప్రతిష్ఠను మరింత పెంపొందింపజేస్తారు. పని ఒత్తిడి అధికముగా ఉండే సమయము ఐనాసరే.. మీ ఇంటి వ్యవహారములను, మీ జీవిత భాగస్వామిని అశ్రద్ధ చేయరు!! దైవానుగ్రహమును కలిగియుండట వలన మనశ్శాంతిని, నిర్మలత్వమును మీరు పొందగలుగుతారు. శత్రువులుగా  భావించిన వ్యక్తులే.. మీకార్యకలాపములకు చేయూత నిచ్చుటకై ముందుకు వస్తారు. అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం అన్ని వేళలా శ్రేయస్కరం. సర్వ రక్షా చూర్ణంతో స్నానమాచరించండి, నవగ్రహ దోషాలను నివృత్తి చేసుకోండి.

**2013 : ఏప్రిల్ : –** ఆరోగ్యమును గురించి –వైద్యుని సంప్రదించవలసి వస్తుంది. మీరు చేయని పొరపాటుకు మిమ్ములను దోషులుగా నిర్ణయించే విషయములో తగు జాగ్రత్తలను పాటించండి. మీ నైపుణ్యమునకు తగిన ప్రతి ఫలమును  పొందుతారు.  ఆలోచనలను ప్రక్కన పెట్టి, మీ దైనందిన కార్యక్రమముల మీదనే దృష్టిని సారిస్తారు.   ఆధ్యాత్మిక కార్యక్రమములకు, శుభకార్యములకు, ధనమును బాగా ఖర్చు చేస్తారు. ఉమ్మడిగా ఏ కార్యకలాపములను చేపట్టకండి! బదిలీకి చేసే ప్రయత్నములు ఫలిస్తాయి. నూతన వ్యవహారములండగలవు. క్రొత్త వ్యక్తులను కలుస్తారు. క్రొత్త ప్రదేశములకు సంబంధించిన సందర్శనము ఉంటుంది బాషా సంబంధమైన ఇబ్బంది ఎదురు కావచ్చు. చట్టపరమైన చిక్కులలో ఉన్న మీ ఆత్మీయులను రక్షించే ప్రయత్నములకు ఆటంకము లుంటాయి. విలువైన, నూతనమైన విదేశీ వస్తువులను సమకూర్చుకుంటారు. ముఖ్యమైన వస్తువులు సమయమునకు కనపడక పోవుట వలన ప్రశాంతతయే లేకుండా పోతుంది. వృత్తి యందు బాధ్యతలు పెరగుటతో సమయమునకు విశ్రాంతిని తీసుకోలేరు. సిద్ధ గంధముతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అర్చించండి.

**2013 : మే: –** వృత్తి యందు మీకు అవసరమైన వసతులను ఏర్పరచుకుంటారు.  ఆహార విషయములో తగు జాగ్రత్తను పాటించ వలసి ఉంటుంది. బంధువులతో కలిసి విందు, వినోదములలో పాల్గొంటారు. కార్యాలయ వ్యవహారములను గురించి స్త్రీ సిబ్బంది జరిపే చర్చలకు హాజరు కావలసి ఉంటుంది. మీ నేర్పుతో ప్రతిభా పాటవములతో ఎదుటి వ్యక్తులను ఆకట్టుకొని, మీకార్యకలాపములను నెరవేర్చుకుంటారు. నూతన వస్త్రముల కొనుగోలుకు, గృహాలంకరణకు కావలసిన విలువైన వస్తువులకు ధనమును అధికముగా ఖర్చు చేస్తారు.  ముఖ్యమైన వ్యక్తి తన సహకారమునందించుట వలన వ్యాపారమునందు లాభములను చవిచూస్తారు.  సంతాన విద్యా

www.mulugu.com

విషయముల మీద మీ దృష్టిని కేంద్రీకరిస్తారు. లక్ష్మీ తామర వత్తులతో దీపారాధన చేయడం మంచిది.

**2013 : జూన్ : –** పురాతన గ్రామములను,మీ జన్మ స్థలమును సందర్శించుట చిన్న నాటి స్నేహితులను, తండ్రి సమకాలికులను కలుసుకొనుట జరుగుతుంది. కొన్ని జ్ఞాపకములు మనోవ్యథకు దారి తీస్తాయి. అవకాశము ఉండీ సమాచారము అందని లోపము వలన ఇతరులకు సాయపడలేనందుకు విచారించే స్థితి రావచ్చును. సముద్ర నీటి స్నానములను చేయుట, పుణ్యక్షేత్రముల సందర్శనమును చేయుట, జరుగుతుంది. సహోదర వర్గముతో ఏకత్వమును సాధించు యత్నములు ఓ దశకు చేరుకుంటాయి. ముఖ్యమైన కార్యక్రమముల చర్చలు, అమలు చేయు పనులు వాయిదా పడతాయి. యూనియన్ వ్యవహారములను, స్వజనుల భేదాభిప్రాయములలోని అసలు సమస్య ఎదుర్కొనే ముందు స్వంత వర్గములోని విభేధములను పరిష్కరించి, అందరినీ ఒకే తాటి మీదనే నడిపిస్తారు. ఆర్థిక వ్యవహారములు అనుకూలిస్తాయి. విజ్ఞానమునకు సంబంధించిన విషయములను, వస్తువులను, ఆధునిక సామగ్రిని సముపార్జిచుతారు. సర్వకాల సర్వావస్థల యందును, దైవ కార్యములే మేలును చేస్తాయి. "దైవము పట్ల భక్తిని చూపుట, ఆరాళీ కుంకుమతో మహాలక్ష్మి పూజించుట మంచిది. అని శాస్త్ర పరమైన సలహా ఇది...అవసరము కూడ!!

**2013 : జూలై : –** వివాదాస్పద వ్యవహారములు పరిష్కారమౌతాయి. టెండర్స్ అతి కష్టము మీద మీకు అనుకూలముగా వస్తాయి. పెట్టుబడి పెట్టిన వారికి భాగములను ఇవ్వవలసి రావచ్చును. వ్యాపారములో అధునాతన సాంప్రదాయములను, సంస్కరణలము ప్రవేశ పెడతారు. ఉద్యోగములో దాదాపుగా మీ వైపు నుండి మానసిక సహాయ నిరాకరణ చాలామందికి ఎదురౌతుంది వినోదములలలో ఆధిక భాగము ప్రయోజనములకే ప్రాధాన్యతలను ఇస్తారు. ముందు ఆలోచనలతో ప్రాధాన్యత లేని వ్యక్తులను అందలములెక్కిస్తారు. ఆంతరంగిక వర్గములో స్థానమును ఇస్తారు. రాజకీయ పరమైన మార్పులు మీ వృత్తి వ్యవహారములను ప్రభావితము చేస్తాయి. బ్యాంక్‌లో ఋణులను పొందు అవకాశములు స్త్రీల సహకారముతోనే సాధ్యమని తెలుస్తుంది. సంతానము, స్నేహితులు, సహాయపడి, మధ్యవర్తిత్వమును నెఅపి మనస్పర్ధలను పోగడతారు. ఇది ఉపయోగపడే అంశము. అవార్డులు, సన్మానములు గుర్తింపు మీకు లభించనున్నాయన్న వార్తలను తెలుసుకుంటారు. మీ గ్రహహతి, దాన ధరములను, ఆధ్యాత్మిక కార్యక్రమములను సూచిస్తున్నది. నాగ సింధూరమును నీటిలో తడిపి, ధరించండి. శక్తి కొద్ది బియ్యం శివాలయములో సమర్పించండి! ఆరావళి కుంకుమార్చనమును చేయుట వలన మేలు జరుగుతుంది.

**2013 : ఆగస్టు : –** ఈ నెల గ్రహ స్థితి సామాజిక, రాజకీయ, బంధుమిత్ర సంతాన సంబంధిత విషయములు ఒక వైపు వృత్తిలో పోరాటము మరొక వైపు సూచిస్తున్నది. ఇతరత్రా విషయముల ప్రభావము వలన మీ వృత్తి వ్యాపార ఉద్యోగ కార్యకలాపములలో మార్పులు అనిశ్చిత స్థితి సంభవిస్తున్నది. చేయవలసిన పనులు చాలా పెండింగ్‌లో నుండుట, ఆపద్ధర్మ అబద్ధములాడుట (ఇతరులక హాని లేనివి) తప్పక పోవచ్చును. విలువైన సమయమును అనవసరమైన కొన్ని సమస్యల పరిష్కారమునకు ఉపయోగిస్తారు. సహోద్యోగులు ,భాగస్వాములు, మిమ్ములను అపార్థము చేసికొనే అవకాశములు ఉన్నవి. " స్వంత వ్యాపారములకు, ఆర్థిక ప్రయోజనములకు మీరు ప్రాధాన్యము నిస్తున్నార"న్న అపోహలను తొలగించుకో వలసి ఉంటుంది. వాస్తవములను పూర్తిగా చెప్పలేని స్థితి రహస్యముగా కొంత సొమ్మును వెచ్చించ వలసిన గ్రహస్థితి ఏర్పడుతుంది. అధికారుల ద్వారా ఇబ్బందులున్నా సంజాయిషీనిచ్చుటకు మీరు అంగీకరించరు. స్వంత ఆలోచనలు ఫలించుట వలన... మీకు ఆర్థిక లాభము సంప్రాప్తించును. ఆర్థిక విషయములుఅనుకూలముగా ఉన్నా మీరు కుటుంబము లోని వారికి తెలియకుండా జాగ్రత్త పడతారు. మీ న్యాయబద్ధమైన కోరికల కొరకు పోరాటము.. తప్పదు.

**2013 : సెప్టెంబరు: –** విశ్రాంతి, విరామ సమయములలోన కూడా అభివృద్ధి కొరకు కృషి చేసి ఆశ్చర్యకరమైన అనుకూల ఫలితములను సాధిస్తారు. గృహములోని వ్యక్తుల ఆరోగ్య విషయముల మీద శ్రద్ధను చూపించ వలసిన స్థితి ఏర్పడుతుంది. నిత్యావసరముల నిమిత్తము..మిత్రులకు, బంధువులకు అప్పును ఇవ్వవలసి రావచ్చును. కోర్టు వ్యవహారములకు వేరొక విధముగా పరిష్కరించుకొను యత్నములు ఫలిస్తాయి. ఈ నెల మూడవ వారము నందలి సూర్య గ్రహణము, మానసిక అవిశ్రాంతికి దారి తీస్తుంది. స్థిరాస్తుల వ్యవహారములను వివాదములకు, అవసర రాద్ధాంతములకు దారితీయవచ్చును. బంధువర్గములోని స్త్రీలు దీనికి కారణము అవుతారు. ఇంటిలోని వారి అసమర్థతకు, నోటి తొందరకు మీరు బాధ్యతను వహించ వలసిన స్థితి, వర్క్ ఆర్డర్స్ పురాతన వస్తువుల సేకరణ చేస్తారు. ప్రమోషన్స్, పెండింగ్ వ్యవహాములు పరిష్కారమౌతాయి. క్రీడలు, గుర్రపు పందెములు లేదా ఇతర జూద క్రీడలు ఆడేవారికి ఆర్థికముగా పెనుగండముల కాలము. నిత్యము సుదర్శన కవచమును పఠించుట, అష్టమూలికా తైలముతో దీపారాధన చేయుట మంచిది. మోఢ్యమి, గ్రహణాల కారణంగా ముఖ్య కార్యక్రమాలకు ఆటంకాలు వస్తాయి. గ్రహ శాంతులు అవసరము. సర్వ రక్షా చూర్ణంతో స్నానమాచరించండి, నవగ్రహ దోషాలను నివృత్తి చేసుకోండి.

www.mulugu.com

**2013 : అక్టోబరు** :– ఈ నెల గ్రహ స్థితి, అధిక ధన వ్యయమును సూచిస్తున్నది. మంచిపని కొరకు బాధ్యతలను నెరవేర్చుకొనుటకు ఈ ధనము సద్వినియోగము అవుతుంది. పొదుపు చేసిన ధనము ఉండుట వలన ఓ ముఖ్య కార్యమును కొద్దిపాటి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని పూర్తి చేస్తారు. " సహాయము చేస్తాము" అన్న వారు అందుబాటులో ఉండరు. మీకు న్యాయముగా రావలసిన ధనము కూడ సర్దుబాటు కాక పోవచ్చును. మీరు చూసిన ఓ ఆహ్వాన పత్రిక దిగ్భ్రాంతిని కలిగిస్తుంది. అన్ని విధములుగా జాగ్రత్తలను వహించాలి. అని నిర్ణయించుకుంటారు. నమ్మకస్తులైన సేవకా సిబ్బంది కుటుంబ పెద్దలు ఆదుకుంటారు. కొంతమంది స్త్రీల వలన చికాకులు, ప్రయోజనములకు నష్టము తప్ప ఉపయోగము ఉండదు. ఇంకొంత మంది స్త్రీలు, అంది వచ్చిన అవకాశములు చెడగొట్టుటలో ముందుంటారు. స్వతంత్ర నిర్ణయములను చేయండి. ఉపయోగము ఉంటుంది. ఉద్యోగపరముగా ముఖ్యమైన సాధారణమైన బాధ్యతలు అధికము అవుతాయి. గౌరవము పెరుగుతుంది. ఆరోగ్య విషయములో జాగ్రత్తను పాటించండి.

**2013 : నవంబరు**:– ఆధ్యాత్మిక, సాంస్కృతిక సభా కార్యక్రమములు జీవన గమనములో ప్రత్యక్షముగానో, పరోక్షముగానో చోటు చేసుకుంటాయి. మిత్రుల సహకారముతో.. స్వయముగా నిర్వహించే ధార్మిక కార్యక్రమములకు మరింత ప్రోత్సాహము లభిస్తుంది సంతానము విద్యారంగములో చేస్తున్న కృషికి తగినట్లుగా మీరు వారికి సహకారమును అందించ లేక పోవచ్చును. సహాయపడవలసిన వర్గము వారికి బేషరతుగా గానీ, బహిరంగముగా గానీ మద్ధతును తెలియజేయలేరు. అందరినీ మంచి చేసుకునే ప్రయత్నములలో నిజమైన స్నేహితులను దూరము చేసుకునే అవకాశము ఉన్నది. బంధువుల బలవంతము వలన ఓ శుభకార్యమును వాయిదా వేస్తున్నట్లుగా అంగీకరిస్తారు. ఆర్థిక విషయములు సామాన్యముగా ఉంటాయి. వృత్తి, ఉద్యోగములు నిరంతర కృషి వలనఆటంకములు లేకుండా సాగిపోతాయి. " అపదలు,ఇబ్బందులు ' నివురు గప్పిన నిప్పు వలె వృత్తి ఉద్యోగములలో పొంచి ఉన్నవి" అను విషయమును గుర్తిస్తారు. నాగసింధూరమును ధరించండి. కొంతలో కొంత ఉపయోగము ఉంటుంది.

**2013 : డిశంబరు** :– ఆలోచన ఫలిస్తుంది. ఆర్థిక స్థితి గతులు మెరుగుదల దిశలో పయనిస్తాయి. స్వల్పకాలిక ట్రాన్‌శాక్షన్స్ లాభిస్తాయి. ప్రత్యర్థి వర్గమువారు ఉద్యోగములో మీ స్థానమునకు చలనమును తెచ్చే యత్నములను చేస్తారు. చాడీలను, చిల్లర స్థాయి ప్రచారములను ధైర్యముగా ఎదుర్కోవలసి ఉంటుంది. ప్రతిసారీ, ఆపదలను తృటిలో తప్పుకుంటారు. ఒత్తిడికి లోనౌతారు. ఉపయోగ పడవని భావించిన పత్రములకు కొన్ని కీలక నిర్ణయముల వలన విలువ ఏర్పడుతుంది. స్త్రీలకు సంబంధించినసమస్యలను విజయవంతముగా పరిష్కరిస్తారు. కోర్టు వ్యవహారములు వాయిదా పడతాయి. వాహనములను మార్చుట, టెలిఫోన్, ఇతర రవాణా సమాచార సంబంధిత ఆధునిక సామాగ్రిని ఏర్పరచుకుంటారు. "ఆత్మీయులైన వారు దూరమయ్యారన్న బాధలు మనసుకు బరువు కావచ్చును. ఇరుగు–పొరుగు వారితో నిష్కారణముగా వచ్చు ద్వేషములను ప్రయత్న పూర్వకముగా నివారించండి. ప్రతిష్ఠాత్మకమైన సంస్థలలోని సభ్యత్వము ఉపయోగపడుతుంది. మేధా ధక్షిణా మూర్తి రూపు ధరించడం వలన మేలు జరుగుతుంది. నిత్యమూ అష్టమూలికా తైలముతో దీపారాధనమును చేస్తే మేలు జరుగుతుంది.

www.mulugu.com